భాభివందనాలు జరుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహ ర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితులు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

అనసూయ సారాభాయ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

అనసూయ లేదా అనూస్య బిన్ సారాభాయ్ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రవేశం కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 11 నవంబర్, 1885 రోజున జన్మించినారు మరణము, 1 నవంబర్ 1972 భారత దేశంలో మహిళా కార్మిక ఉద్యమానికి మార్గదర్శకులాలు ఆమె 1920లో భారత దేశంలోని పురాతన వస్త్ర కార్మికుల సంఘం అయినా అహ్మదాబాద్ టెక్స్టైల్ లేబర్ అసోసియేషన్ మజ్దూర్ మహాజస్సంగును 1927లో మిల్లులలోని బాలికలకు విద్యను అందించడానికి కన్యాగృహను స్థాపించినారు అంతేకాకుండా భారత స్వాతంత్ర ఉద్యమం యొక్క ప్రారంభ పోరాట సమయంలో మహాత్మా గాంధీకి ఆమె ఆత్మీయ స్నేహితురాలు గా భావించేవారు అలాగే సబర్మతిలో తన ఆశ్రమాన్ని స్థాపించడంలో ఆమె ఆయనకు సహాయపడింది పుట్టింది 11 నవంబర్ 1885 రోజున జన్మస్థలం అహ్మదాబాద్ గుజరాత్ భారతదేశం మరణము, 1 నవంబర్ 1972 వయస్సు 86 సంవత్సరములు విద్య లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ బంధువులు ప్రారంభ జీవితం మరియు విద్య సారాభాయ్ 11 నవంబర్ 1885 రోజున అహ్మదాబాద్ లో పారిశ్రామికవేత్తలు మరియు వ్యాపారవేత్తల కుటుంబమైన సారాభాయ్ కుటుంబంలో జన్మించినారు ఆమెకు 9 ఏళ్ల వయసులో ఆమె తల్లిదండ్రులు ఇద్దరు మరణించినారు అందువల్ల ఆమెను ఆమె సోదరుడు అంబులాల్ సారాభాయ్ ను మరియు ఒక చెల్లెలిని ఒక మామయ్యతో నివసించడానికి పంపించినారు ఆమెకు 13 సంవత్సరాల వయసులో విఫలమైన బాల్య వివాహం జరిగింది ఆ వివాహం తర్వాత రద్దు చేయబడింది ఆమె సోదరుడి సహాయంతో వైద్య పట్టా పొందడానికి 1912లో ఇంగ్లాండ్కు వెళ్లారు కానీ వైద్య పట్టా పొందడంలో భాగంగా జంతువుల విచ్ఛేదనం తన జైనవిశ్వాసాలకు విరుద్ధమని గ్రహించినప్పుడు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కు మారినారు ఇంగ్లాండ్లు ఉన్నప్పుడు ఆమె పాబియన్ సొసైటీ చే ప్రభావితురాలు అయ్యారు మరియు సఫ్రాజత్ ఉద్యమంలో పాలుపంచుకున్నారు రాజకీయం జీవితం సారాభాయ్ 1913లో భారతదేశానికి తిరిగి వచ్చి మహిళలు మరియు పేదల అభ్యున్నతి కోసం ముఖ్యంగా మిల్లు కార్మికుల కోసం పనిచేయడం ప్రారంభించినారు ఆమె ఒక పాఠశాలను కూడా ప్రారంభించినారు 36 గంటలు షిఫ్ట్ తర్వాత అలసిపోయి ఇంటికి తిరిగి వస్తున్న మహిళ మిల్లు కార్మికులను చూసిన తర్వాత ఆమె కార్మిక ఉద్యమంలో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు 1914లో ఏమాదాబాద్ లో జరిగిన సమ్మెలో వస్త్ర కార్మికులను సంఘటితం చేయడంలో ఆమె సహాయపడ్డారు 1918 లో నెలరోజుల పాటు జరిగిన సమ్మెలో కూడా ఆమె పాల్గొన్నారు అక్కడ నేత కార్మికులు తమ వేతనాలలో 50% పెంపును కోరగా వారికి 20 శాతం మాత్రమే ఇస్తామని ప్రతిపాదించినారు ఆ కుటుంబ స్నేహితుడైన మహాత్మా గాంధీ అప్పటికే సారాభాయ్కి మార్గదర్శిగా వ్యవహరిస్తున్నారు గాంధీ కార్మికుల తరపున నిరాహార దీక్షను ప్రారంభించినారు మరియు కార్మికులు చివరికి 35% పెంపును సాధించినారు ఆ సమయంలో సారాభాయ్ కార్మికుల రోజువారి సామూహిక సమావేశాలను నిర్వహించినారు వాటిలో గాంధీ ప్రసంగించినారు దీని తరువాత 1917 లో అహమదాబాద్ టెక్స్టైల్ లేబర్ అసోసియేషన్ మజ్దూర్ మహాజన్ సన్ ఏర్పడింది మరియు మహాత్మా గాంధీ అనసూయను దాని జీవితకాల అధ్యక్షురాలుగా నియమించినారు సారాభాయ్ తన వృత్తి జీవితం ప్రారంభంలో వివిధ వృత్తి సంఘాలను నిర్వహించినారు మరియు 19 20 నాటికి టెక్స్టైల్ లేబర్ అసోసియేషన్ అని సముదాయాన్ని స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు తన జీవితాంతం సారాభాయి తాను పనిచేసిన కార్మికుల కోసం సంప్రదింపులు మరియు వివాద పరిష్కారంతో సహాయం చేసినారు వారసత్వం మరియు మరణం సారాభాయిని మోటో బెన్ అని పిలిచేవారు గుజరాతీలు దీని అర్థం అక్క ఆమె సెల్ఫ్ ఎంప్లాయిస్ ఉమెన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎస్ ఈ డబ్ల్యూ ఏ వ్యవస్థాపకురాలైన ఎలా పట్టుకో మార్గదర్శకత్వం వహించినారు సారాభాయ్, 1 నవంబర్ 1972 రోజున మరణించినారు 11 నవంబర్ 2017 రోజున గూగుల్ సారాభాయ్ 132వ పుట్టినరోజును గూగుల్ తో జరుపుకుంది ఇది భారతదేశంలోని

అనసూయా సారాభాయ్ (జ. 1885, నవంబరు 11 – మ. 1972) భారతదేశంలో మహిళా కార్మిక ఉద్యమానికి ఆద్యురాలు. 1920లో ఈమె భారతదేశంలోనే తొలి జౌళి కార్మిక సంఘమైన, అహ్మదాబాదు వస్త్రపరిశ్రమ కార్మికుల సంఘం (మజ్దూర్ మహాజన్ సంఘ్) ను స్థాపించింది.[1]



ఇంగ్లాండులో అనసూయా సారాభాయ్

వినియోగదారులకు కనిపించింది అనసూయ సారాభాయ్ భారత అంతరిక్ష కార్యక్రమం పితామహుడి పరిగణించబడే భారతీయ శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్ యొక్క అత్త సారాభాయ్ కుటుంబం జాబితా నుండి వచ్చినది ఈరోజు అనసూయ సారాభాయ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్స్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితులు మీ కర్నాటి

కూకట్పల్లి -- మూసాపేట ట్రక్ పార్క్ భూములను అమ్మొద్దు!











మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్ సునీత.13-11-2026 ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములను విక్రయించడాన్ని వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే భూముల వేలాన్ని నిలిపివేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఆస్తులు కాపాడటమే మా లక్ష్యం... ప్రజా ఉద్యమమే మా మార్గం

సంకేపల్లి లో మాజీ సర్పంచ్ ఎంకేపల్లి ఇందిరా లక్ష్మణ్ ఆధ్వర్యంలో మహా పడిపూజ



చేవెళ్ల నవంబర్ 13 మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్ స్వామియే శరణం అయ్యప్ప... అనే భక్తి నినాదాలతో సంకేపల్లి గ్రామం నవంబర్ 15 తారీఖున భక్తి పారవశ్యంలో మునగనుంది. సంకేపల్లి మాజీ సర్పంచ్ ఎంకేపల్లి ఇందిరా లక్ష్మణ్ లి ఆధ్వర్యంలో లిశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరగనుంది. అయ్యప్ప స్వామి మండల దీక్ష ప్రారంభమైన ఈ పవిత్ర సమయంలో శబరిమలలో వెలసిన స్వామివారికి ప్రత్యేకంగా నిర్వహించే ఈ మహా పడిపూజలో 18 మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని భక్తితో కొలువనున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎంకేపల్లి ఇందిరా లక్ష్మణ్ గారు మాట్లాడుతూ "అయ్యప్ప స్వామి కృపతో మన గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఈ మహా పడిపూజ నిర్వహిస్తున్నాము. గ్రామ ప్రజలందరి సంక్షేమం కోసం, రైతులు, యువకులు, మహిళలు అందరూ బాగుండాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాము" అని అన్నారు. ఈ మహా పడిపూజలో భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కావున సంకేపల్లి గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల అయ్యప్ప భక్తులు, మాలధారులు, స్వాములు అందరూ ఈ మహా పడిపూజలో తప్పక పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందగలరని కోరుతున్నాము.

30 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :13-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముథోల్, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం పంపిణీ చేయనున్నారు. మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ క్యాంపు కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు హాజరుకావాలని కోరారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరైన లబ్ధిదారులందరూ నిర్ణీత సమయానికి కార్యాలయానికి చేరుకుని తమ చెక్కులను స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

డిసెంబర్ వరకే హైదరాబాద్కు నీళ్లు



నవంబర్ 13. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767.
సింగూరు, మంజీరా ప్రస్తుత నీటిమట్టం ప్రకారం కేవలం 42 రోజులకు సరిపడా నీళ్లు ఉన్నట్టు గుర్తింపు సింగూరు, మంజీరా జలాశయాల్లో నీరు కేవలం 42 రోజులకు మాత్రమే సరిపోతుందని, ఆ తర్వాత హైదరాబాద్ నగరానికి నీటి కొరత తప్పదని చెబుతున్న అధికారులు శేరిలింగంపల్లి, పటాన్చెరు, జూబ్లీహిల్స్, కూకట్పల్లి, సనత్నగర్, రాజేంద్రనగర్, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు నీటి సరఫరా కష్టమేనని అంచనా ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంపై నీటి కొరత ప్రభావం ఎక్కువగా పడే అవకాశం ఉందని హెచ్చరికలు సింగూరు, మంజీరా నుంచి నీళ్లు సరఫరా అయ్యే ప్రాంతాలకు గోదావరి జలాలను మళ్లించే ప్రత్యామ్నాయ చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు 6 నెలల క్రితం గోదావరి నీళ్లను కిందకు వదలకుండా ఉండి ఉంటే ఈరోజు ఈ దుస్థితి వచ్చేది కాదని నిపుణుల విమర్శలు??????

సంతాన భాగ్యం కోసం నాగుల చవితి పూజలు...!

నవంబర్ 13.
ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. కార్తీక మాసంలో వచ్చే తొలి పండుగ నాగుల చవితి. ఇవాళ మహిళలు పుట్టలు, దేవాలయాల్లోని నాగ ప్రతిమలను పూజిస్తారు. పుట్టలో ఆవు పాలు పోసి, పసుపు, కుంకుమను సమర్పిస్తారు. అలాగే సుబ్రహ్మణ్య స్వామిని ఆరాధించడం, రావి - వేప చెట్ల కింద నాగ ప్రతిమలను పూజిస్తే సర్ప దోషాలు తొలగిపోతాయని, సంతాన భాగ్యం కలుగుతుందని, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు చేకూరుతాయని భక్తుల నమ్మకం. ఇవాళ సుబ్రహ్మణ్యాష్టకం, భుజంగ స్తోత్రం చదవాలి.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

ఆధ్యాత్మిక కార్యక్రమాలు, శుభకార్యాల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్









నవంబర్ 13. ఎం. నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9962132767. పటాన్చెరు పట్టణంలోని జేపీ కాలనీ జీహెచ్ఎంసీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో ఫణీంద్రరెడ్డి గారి ఆధ్వర్యంలో, వెంకట్రావు గురుస్వామి గారి నేతృత్వంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్లో వీణ= యువసేన సభ్యుడు కిరణ్ గారి కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ, ప్రజల సంతోషాల్లో పాలుపంచుకుంటూ అందరికీ అందుబాటులో ఉంటున్న మాద్రి పృథ్వీరాజ్ గారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించిన బి ఆర్ ఎస్ మాజీమంత్రి హరీష్ రావు.



మహాను న్యూస్ నవంబర్ 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములైన కూకట్పలి మూసాపేట ట్రాక్ పార్క్ భూములను అమ్మొద్దని వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్వర్యంలో నిర్వహించిన భారీ ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు ప్రభుత్వం వెంటనే భూముల వేలాన్ని నిలిపివేయాలని లేనిపక్షంలో బి ఆర్ ఎస్ సిపిఐ సిపిఎం పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్ నంద, ఎమ్మెల్సీ లు నవీన్ కుమార్ శంబిపూర్ రాజు, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు ప్రజల ఆస్తులు కాపాడడమే మన లక్ష్యం ప్రజా ఉద్యమమే మా మార్గం.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాదయాత్రలో ప్రమాదం చోటుచేసుకుంది.



నవంబర్ 13. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. శుక్రవారం అనాజీపురం చౌరస్తా వద్ద పాదయాత్ర తిరుమలగిరి వైపు వెళ్తుండగా.. మల్లన్న ప్రయాణిస్తున్న టయోటా వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన టయోటా కారు ఎదురుగా వస్తున్న ఆర్మీ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీన్మార్ మల్లన్నకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో ఆర్మీ జవాన్లు కారులో ప్రయాణిస్తున్న తిరుమలగిరికి చెందిన మేడబోయిన సాయినాథ్‌తో పాటు ఆయన డ్రైవర్ భార్య గాయపడ్డారు. వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. మల్లన్న వాహనంలో డ్రైవర్ బన్నీ, ఆయన సన్నిహితుడు రంగన్న ఉన్నట్లు సమాచారం.

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం అల్లవాడ గేటు సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుగా వస్తున్న మరో కారును తప్పించే ప్రయత్నంలో ఆర్మీ జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురైంది, ఈ ఘటనలో మొత్తం 14 మంది జవాన్లు గాయపడ్డారు....



నవంబర్ 13. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. డ్రైవింగ్ శిక్షణలో ఉండగా ప్రమాదం ఈ.. ప్రమాదంలో డ్రైవింగ్ శిక్షణలో ఉన్న హవల్దార్ అవిందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనతో పాటు ప్రయాణిస్తున్న మరో 13 మంది జవాన్లు కూడా గాయపడ్డారు. గాయపడిన వారిలో మల్లప్ప, విశ్వనాథ్, రాజీవ్, అర్జున్ప్ప, జీవన్, జీత్వాస్ పరాస్, అశ్విన్, నుద్దిమ్, సూరజ్ తదితరులు ఉన్నారు. ఆసుపత్రికి తరలింపు.. నిలకడగా ఆరోగ్యం.. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ఆర్కానో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జవాన్లందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

హల్దా గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన కుబీర్ ఎం.పీ.ఓ భీమేష్...



(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). .తేది:13-11-2026. నిర్మల్ జిలా కుబీర్ మండలంలోని హల్దా గ్రామ పంచాయతీని కుబీర్ మండల ఎం.పీ.డి.ఓ.భీమేష్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించి, పంచాయతీ నిర్వహణ తీరును సమీక్షించారు.అలాగే గ్రామంలోని మురికి కాలువలను పరిశీలించి పారిశుధ్య పనుల పై ఆరా తీశారు.గ్రామంలో చేపడుతున్న సోఫిట్ నిర్మాణ పనుల పురోగతి గురించి తనిఖీ చేశారు.గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

భూముల రీ-సర్వే ప్రక్రియను పార దర్శకంగా పూర్తి చేయాలి...



(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక). తేది:13-11-2026. నిర్మల్ జిల్లా లోని 85 గ్రామాలలో చేపడుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మండలాల వారీగా పురోగతిని పరిశీలించారు. రైతుల సమక్షంలోనే సర్వే చేసి భూముల హద్దులను స్పష్టంగా గుర్తించాలని, రికార్డులలో తిప్పలు లేకుండా చూడాలన్నారు.ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

భైంసా డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు...

డీ.ఎం. హరిప్రసాద్.

(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేది:13-11-2026. నిర్మల్ జిల్లా భైంసా ఆర్.టి.సీ డిపో ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా వేములవాడ,పండర్ పూర్ యాత్రలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు భైంసా డిపో మేనేజర్ హరిప్రసాద్ తెలిపారు.నవంబర్ 16 న ధర్మపురి, కొండగట్టు మీదుగా వేములవాడకు (టికెట్ రూ. 600), నవంబర్ 21 న పండర్ పూర్ కు 3 రోజుల యాత్రకు (టికెట్ రూ.2,450) చొప్పున బస్సులు సకాలంలో నడుపుతామన్నారు. ఈ అవకాశాన్ని ముధోల్ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత . సమాచారం కోసం 995922600 నంబర్ కు సంప్రదించాలని సూచించారు.

హైదరాబాద్ నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ భగవత్..!

నవంబర్ 13. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే, అయితే హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా 1995 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్ కు ఈసారి కీలక బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా శుక్రవారం మహేష్ భగవత్ బాధ్యతలు చేపట్టారు. ఈ అవకాశం ఇచ్చినందుకు ఆయ న ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నగరంలోని శాంతి భద్రతల అంశంపై మాట్లాడారు. హైదరాబాద్‌లో శాంతి భద్రతలు, మహిళా భద్రత, ట్రాఫిక్ వంటివి కీలక అంశాలు. ప్రతి ఏటా 1.80 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. అందుకే ఈ అంశాల కు మేము ప్రాధాన్య మిస్తాం. మరోవైపు ల్యాండ్ వాల్యూ పెరగడం వల్ల భూ తగాదాల్లో దాడులు జరుగుతున్నాయి. వీటిపై కఠిన చర్య లు తీసుకుంటాం. హైదరాబాద్‌లో అనుభవం ఉన్న అధికారులు ఎందరో ఉన్నారు, మేమందరం కలిసి టీమ్‌గా పని చేస్తాం. తరచూ నేరాలకు పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారిపై పీడీ యాక్ట్ లు పెడతాం. పాత నేరస్థులపై నిఘా పెట్టడమే కాకుండా నేరాలు చేసిన వారికి శిక్ష పడేలా చూస్తాం' అని సీపీ మహేష్ భగవత్ భరోసా ఇచ్చారు...



గొడ్రాలు అంటూ వేధింపులు.. భర్తను కత్తితో నరికి చంపిన భార్య..!

నవంబర్ 13. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. సంతానం కలగలేదని నిత్యం అవమానిస్తూ, మద్యం మత్తులో వేధిస్తున్న భర్తపై భార్య కత్తితో దాడి చేసి హత్య చేసిన ఘటన బెంగళూరులో కలకలం రేపింది. బెంగళూరులోని కెంపేగౌడనగర్ పరిధి లక్ష్మీపురలో రాజశేఖర్ (32), మాలాశ్రీ (30) దంపతులు నివసిస్తున్నారు. రాజశేఖర్ ఓ బ్యాంకులో రుణాల మంజూరు విభాగంలో పనిచేస్తున్నాడు. వివాహమై ఏళ్లు గడుస్తున్నా పిల్లలు కలగకపోవడంతో భార్యను తరచూ 'గొడ్రాలు' అంటూ దూషిస్తూ, మద్యం తాగి వచ్చి వేధించేవాడని సమాచారం. ఈ క్రమంలో బుధవారం రాత్రి మరోసారి ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తీవ్ర ఆగ్రహానికి గురైన మాలాశ్రీ వంటగదిలోని కత్తి తీసుకొచ్చి భర్తపై విచక్షణారహితంగా దాడి చేసింది. తీవ్ర గాయాలపాలైన రాజశేఖర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మాలాశ్రీని అరెస్టు చేసి, హత్యకు గల పూర్తి కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు...



ఆరోగ్య భద్రతకు సీఎం రిలీఫ్ ఫండ్--- పేదల వైద్యానికి బి ఆర్ ఎస్ అండ.



మహాను న్యూస్ నవంబర్ 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం:.. శ్రీ కె.పి వివేకానంద చోరువతో 8 మంది లబ్ధిదారులకు మూడు లక్షల 8 వేల విలువైన రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ... జీడిమెట్ల డివిజన్ 132వ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు కుత్బుల్లాపూర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద గారి చోరువతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మూడు లక్షల 8 వేల రూపాయల విలువైన రూపాయల ఎనిమిది చెక్కులను లబ్ధిదారులకు వీరారెడ్డి నరేందర్ రెడ్డి సీనియర్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ పండు ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్న శ్రీ కెపి వివేకానంద గారికి లబ్ధిదారుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు సుధాకర్ గౌడ్, సూదుల సంపత్ గౌడ్ ఎల్లా గౌడ్ చంద్రశేఖర్ రెడ్డి కుంట వేణు ఆటో బలరాం గణేష్ రాజు యాదవ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

శాస్త్రీయ అభివృద్ధికి మైసూరు రాజకుటుంబం కృషి

మైసూరు: భారతదేశంలో విజ్ఞాన శాస్త్రం, ఆధ్యాత్మికత ఎప్పుడూ కలిసికట్టుగానే ముందుకు సాగుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని ప్రాచీన కాలంలోనే భారతీయులు విశ్వ రహస్యాలను అధ్యయనం చేశారని, గ్రహాల కదలికలను నిశితంగా పరిశీలించి ఖగోళ శాస్త్రంలో విశేష పరిజ్ఞానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. నేటి భారతీయ యువత ఆస్ట్రోఫిజిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోందని కొనియాడారు. కర్ణాటక పర్యటనలో భాగంగా శుక్రవారం మైసూరులోని చాముండి కొండల దిగువన ఉన్న మైసూరు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో దేశంలోనే తొలి ఎల్ఈడీ డోమ్ ప్లానిటోరియం 'కాస్మోస్ మైసూరు'ను ప్రధాని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ శాస్త్రీయ వారసత్వం, అంతరిక్ష రంగంలో సాధిస్తున్న విజయాలను వివరించారు.

భారతదేశంలో విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి మైసూరు రాజకుటుంబం అందించిన సేవలను ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. మైసూరు విశ్వవిద్యాలయ స్థాపనతో పాటు బెంగళూరులోని ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) ఏర్పాటుకు భూమిని విరాళంగా అందించడం ద్వారా దేశంలో శాస్త్రీయ పరిశోధనలకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. విద్య, పరిశోధన రంగాల్లో వారు చూపిన దూరదృష్టి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

చంద్రయాన్-3తో ప్రపంచానికి భారత సత్తా

అంతరిక్ష పరిశోధనల్లో భారత్ సాధించిన విజయాలను మోదీ ప్రస్తావించారు. చంద్రయాన్-3 ప్రయోగం ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని తెలిపారు. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత యువ శాస్త్రవేత్తలు, పరిశోధకులు



మరిన్ని విజయాలు సాధించే దిశగా ముందుకు సాగుతున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. "భారతదేశంలో ఆధ్యాత్మికత, విజ్ఞాన శాస్త్రం ఎప్పుడూ కలిసే నడుస్తాయి. ఆధునిక పరికరాలు అందుబాటులో లేని కాలంలోనే మన పూర్వీకులు విశ్వాన్ని, గ్రహాల కదలికలను నిశితంగా అధ్యయనం చేశారు. విశ్వంలోని అనేక రహస్యాలను ఛేదించేందుకు సంక్లిష్టమైన గణిత లెక్కలను సైతం ఎంతో సులభంగా పూర్తి చేశారు."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

కాస్మోస్ మైసూరు ప్రత్యేకతలు ఇవే!

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ నిర్మించిన కాస్మోస్ మైసూరు ప్లానిటోరియం ఖగోళ విజ్ఞానానికి సరికొత్త వేదికగా నిలవనుంది. సంప్రదాయ ప్లానిటోరియంలకు భిన్నంగా ఇందులో ప్రొజెక్టర్లకు బదులుగా అత్యాధునిక ఎల్ఈడీ సాంకేతికతను వినియోగించారు.

- 15 మీటర్ల వెడల్పుతో ప్రత్యేకంగా వంపు తిరిగిన డోమ్‌ను నిర్మించారు.
- డోమ్‌పై సుమారు 6,150 ప్యానెల్స్‌ను ఏర్పాటు చేశారు.
- వీటిలో మొత్తం 4.2 కోట్ల వ్యక్తిగత ఎల్ఈడీలను అమర్చారు.
- ఎల్ఈడీలను రియల్‌టైమ్‌లో నియంత్రించే సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చారు.
- నక్షత్రాలు, గ్రహాలు, గెలాక్సీలు, విశ్వానికి సంబంధించిన దృశ్యాలను అత్యంత స్పష్టంగా వీక్షించే అవకాశం కల్పించారు. ఈ ప్లానిటోరియం విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ ప్రజల్లో ఖగోళ శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు విద్య, పరిశోధన, శిక్షణకు కేంద్రంగా ఉపయోగపడనుంది. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

100 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ క్లబ్‌లో బెంగళూరు

కర్ణాటక పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బెంగళూరు నమ్మ మెట్రో పింక్ లైన్‌ను కూడా ప్రారంభించారు. మెట్రో రైలు విస్తరణ కేవలం రవాణా ప్రాజెక్టు మాత్రమే కాదని, నగర ప్రజలకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందించే కీలకమైన మౌలిక సదుపాయమని పేర్కొన్నారు. దిల్లీ-ఎన్‌సీఆర్, ముంబయి మెట్రోపాలిటన్ ప్రాంతాల తర్వాత 100 కిలోమీటర్లకు పైగా మెట్రో నెట్‌వర్క్ కలిగిన మూడో నగరంగా బెంగళూరు నిలిచిందని తెలిపారు. కొత్త మెట్రో మార్గంతో నగరంలోని విద్యాసంస్థలు, ఐటీ కంపెనీలు, వ్యాపార, వాణిజ్య కేంద్రాలకు రవాణా అనుసంధానం మరింత మెరుగుపడుతుందని వివరించారు.

రైల్వే రంగంలోనూ ఆధునికీకరణ

దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులను ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావించారు. వందే భారత్ రైళ్లు, అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి ద్వారా ఆధునిక రవాణా వ్యవస్థను నిర్మిస్తున్నామని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కర్ణాటకలోని చామరాజనగర్, చిక్కమగళూరు సహా 60కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. మొత్తంగా విజ్ఞాన శాస్త్రం, ఆధ్యాత్మిక వారసత్వం, ఆధునిక సాంకేతికత, రవాణా మౌలిక సదుపాయాల అభివృద్ధిని సమన్వయం చేస్తూ భారత్‌ను ప్రపంచస్థాయి ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ఓపెన్ స్కూల్ లో ప్రవేశాలకు గడువు పొడిగింపు...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేదీ: 13-11-2026. తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి గాను పదోతరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాల గడువును ఈనెల 30 వ తేదీ వరకు పొడిగించినట్లు నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ హైదరాబాద్ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు నవంబర్ 13 నుండి 30 నిర్ణీత రుసుముతో పాటు, అపరాధ రుసుము చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామని తెలిపారు.

ప్రగతి నగర్ పాఠశాల స్థలం రక్షించాలని డీఈవో విద్య అధికారి గారికి వినతిపత్రం సమర్పించిన మాజీ టి పి సి సి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి.



మహాను న్యూస్ నవంబర్ 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ డివిజన్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలం విషయంలో నెలకొన్న వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన మాజీ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థలం విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పాఠశాల స్థలంలో ఎవరు కూడా అడుగు పెట్టడానికి వీలులేదని స్పష్టం చేశారు త్వరలోనే కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబును కలిసి పాఠశాల స్థలంలో చట్టపరంగా అన్ని హక్కులు కల్పించే విధానాన్ని కృషి చేస్తానని తెలియజేశారు అనంతరం పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి డిఈఓ గారికి పాఠశాల స్థలము రక్షించడానికి తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధ్యక్షులు స్థానిక నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రపంచ దేశాల చూపు బ్రహ్మోస్‌పైనే!

హైదరాబాద్: భారత రక్షణ రంగానికి గర్వకారణమైన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటికే ఫిలిప్పీన్స్ బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థను కొనుగోలు చేయగా, తాజాగా వియత్నాంతోనూ భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. వీటితో పాటు ఆగ్నేయాసియాకు చెందిన మరికొన్ని దేశాలు కూడా ఈ క్షిపణి వ్యవస్థను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఆయా దేశాలతో చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ అధికారిక అనుమతులు లభించిన వెంటనే కొత్త ఎగుమతి ఒప్పందాలు ఖరారయ్యే అవకాశం ఉందని బ్రహ్మోస్ ఏరోస్పేస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ జైతీర్థ్ ఆర్. జోషి వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోస్ ఎగుమతులు, క్షిపణి పనితీరుపై పలు కీలక విషయాలు వివరించారు.

ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచవ్యాప్త గుర్తింపు

ఆపరేషన్ సిందూర్ తర్వాత బ్రహ్మోస్ క్షిపణి సామర్థ్యంపై అంతర్జాతీయంగా ఆసక్తి మరింత పెరిగిందని జైతీర్థ్ జోషి తెలిపారు. ఈ ఆపరేషన్‌లో వినియోగించిన కొన్ని క్షిపణులు 10 నుంచి 20 ఏళ్ల క్రితం తయారైనవని వెల్లడించారు. ఇన్నేళ్ల పాటు నిల్వ ఉంచినప్పటికీ, అవసరమైన సమయంలో అవి సమర్థవంతంగా పనిచేయడం వాటి నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. క్షిపణుల దీర్ఘకాలిక పనితీరును నిర్ధారించడంలో నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ (చీణు) విధానం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ పరీక్షల ద్వారా క్షిపణులకు ఎలాంటి నష్టం కలిగించకుండానే వాటి అంతర్గత పరిస్థితిని అంచనా వేయవచ్చని తెలిపారు.

అసలు ఎన్‌డీటీ పరీక్ష అంటే ఏమిటి?

నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ అంటే ఎలాంటి పరికరాన్ని లేదా దాని భాగాలను ధ్వంసం చేయకుండా, వాటి నాణ్యత, దృఢత్వం, పనితీరును పరిశీలించే పరీక్షా విధానం. ముఖ్యంగా రక్షణ, విమానయాన, అంతరిక్ష పరిశోధన రంగాల్లో దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

- లోపాల గుర్తింపు: పరికరాలను విడదీయకుండానే అంతర్గత లోపాలను గుర్తించవచ్చు.
- నాణ్యత పరిశీలన: లోహ భాగాలు, నిర్మాణాల్లో పగుళ్లు, బలహీనతలను గుర్తించవచ్చు.



- దీర్ఘకాలిక భద్రత: ఏళ్ల తరబడి నిల్వ ఉంచిన పరికరాల పరిస్థితిని అంచనా వేయవచ్చు.
- పనితీరు నిర్ధారణ: అవసరమైన సమయంలో వినియోగానికి అనువుగా ఉన్నాయో లేదో పరీక్షించవచ్చు.

క్షిపణులు, యుద్ధ విమానాలు వంటి అత్యాధునిక రక్షణ పరికరాలను దీర్ఘకాలం నిల్వ ఉంచాల్సి ఉంటుంది. అలాంటి సందర్భాల్లో ఎన్‌డీటీ పరీక్షలు వాటి విశ్వసనీయతను అంచనా వేయడానికి ఉపయోగపడతాయి.

బ్రహ్మోస్ క్షిపణి ప్రత్యేకతలివే!

భారత్‌కు చెందిన రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ), రష్యాకు చెందిన ఎన్‌పీఓ మషినోస్ట్రోయెనియా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని అభివృద్ధి చేశాయి. రెండు దశల్లో పనిచేసే ఈ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి అత్యంత వేగంతో లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం కలిగి ఉంది.

- వేగం: సుమారు మాక్ 2.8 వేగంతో ప్రయాణించగలదు.
- ఇంజిన్: సాలిడ్ ప్రొపెల్లెంట్ బూస్టర్, లిక్విడ్ ఫ్యూయెల్ రామ్‌జెట్ ఇంజిన్‌తో పనిచేస్తుంది.
- సాంకేతికత: అత్యాధునిక మార్గదర్శక వ్యవస్థతో నిర్దేశిత లక్ష్యాలను ఛేదించగలదు.
- వినియోగం: భూమి, సముద్రం, గగనతలం నుంచి ప్రయోగించే వివిధ రూపాల్లో అందుబాటులో ఉంది.
- ప్రత్యేకత: అధిక వేగం, తక్కువ ప్రతిస్పందన సమయం దీని ప్రధాన బలాలు.

భారత రక్షణ ఎగుమతులకు కొత్త అవకాశాలు

ప్రపంచ దేశాలు భారత రక్షణ ఉత్పత్తులపై ఆసక్తి చూపుతుండటం దేశీయ రక్షణ పరిశ్రమకు సానుకూల పరిణామంగా భావిస్తున్నారు. ముఖ్యంగా బ్రహ్మోస్ వంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలకు విదేశీ మార్కెట్లలో ఆదరణ పెరగడం భారత్‌కు వ్యూహాత్మకంగానూ, ఆర్థికంగానూ ప్రయోజనకరంగా మారనుంది. ఫిలిప్పీన్స్, వియత్నాం తర్వాత మరిన్ని దేశాలతో ఎగుమతి ఒప్పందాలు కుదిరితే భారత రక్షణ ఉత్పత్తుల అంతర్జాతీయ స్థాయి మరింత పెరిగే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ అనుమతులు, కొనసాగుతున్న చర్చల ఫలితాలపై తదుపరి ఒప్పందాల భవిష్యత్తు ఆధారపడి ఉంది.

భారత్‌కు ఇంకా సంపూర్ణ ఆహార భద్రత లేదు!

న్యూఢిల్లీ: వ్యవసాయ రంగంలో భారత్ గణనీయమైన ప్రగతి సాధిస్తున్నప్పటికీ, ఆహార ఉత్పత్తుల సరఫరా విషయంలో ఇంకా సంపూర్ణ స్వయం సమృద్ధిని సాధించలేదని నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ అశోక్ కుమార్ లాహిరి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వంటనూనెల అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడటం దేశ ఆహార భద్రతకు సవాలుగా మారుతోందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలోనే అత్యధికంగా వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్న దేశమని గుర్తుచేశారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఆహార ఉత్పత్తుల విషయంలో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు.

వంటనూనెల దిగుమతులకే రూ.లక్షల కోట్ల వ్యయం

దేశీయంగా వంటనూనెల వినియోగం భారీగా ఉండటంతో అవసరాల్లో సగానికి పైగా దిగుమతుల ద్వారానే సమకూర్చుకోవాల్సి వస్తోందని లాహిరి తెలిపారు. ఏటా సుమారు 17 మిలియన్ మెట్రిక్ టన్నుల వంటనూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఇందుకోసం దాదాపు 20 బిలియన్ అమెరికన్ డాలర్లు వెచ్చిస్తున్నామని వెల్లడించారు. దేశీయంగా నూనెగింజల సాగు, ఉత్పత్తి పెంచాల్సిన అవసరాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

పప్పుధాన్యాల వినియోగంలో భారత్‌దే అగ్రస్థానం

పప్పుధాన్యాల ఉత్పత్తి, వినియోగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని అశోక్ కుమార్ లాహిరి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వినియోగించే పప్పుధాన్యాల్లో దాదాపు నాలుగో వంతు భారత్‌లోనే వినియోగమవుతోందని పేర్కొన్నారు. దేశంలో ఏటా సుమారు 25 నుంచి 27 మిలియన్ టన్నుల పప్పుధాన్యాలను వినియోగిస్తున్నట్లు వివరించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే వ్యవసాయ రంగంలోనూ సమగ్ర అభివృద్ధి సాధించాలని, అందులో భాగంగా 'వికసిత్ కృషి'కి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆహార ఉత్పత్తుల విషయంలో దేశం పూర్తిస్థాయి భద్రత సాధించిందా? అనే ప్రశ్నకు ప్రస్తుత పరిస్థితుల్లో లేదనే సమాధానం వస్తుందని వ్యాఖ్యానించారు.

విదేశాల నుంచి దిగుమతులపైనే ఆధారం

భారత్ పలు రకాల పప్పుధాన్యాలు, వంటనూనెల కోసం వివిధ దేశాలపై ఆధారపడుతోందని లాహిరి వివరించారు.

- శనగలు: ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.
- మసూర్ పప్పు: ఆస్ట్రేలియా, కెనడా నుంచి సరఫరా అవుతోంది.
- ఇతర పప్పుధాన్యాలు: మయన్మార్, ఆఫ్రికా, రష్యా నుంచి దిగుమతి అవుతున్నాయి.
- వంటనూనెలు: ఇండోనేషియా, మలేషియా, అర్జెంటీనా, బ్రెజిల్ తదితర దేశాల నుంచి వస్తున్నాయి.

దేశీయ అవసరాల కోసం విదేశాల నుంచి దిగుమతులు చేసుకోవడంలో తప్పేమీ లేదని, అయితే వాటిపై అతిగా ఆధారపడటం దీర్ఘకాలంలో సమస్యలకు దారితీయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ సంక్షోభాలు వస్తే ధరల భారం

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, వాణిజ్య ఆంక్షలు, వాతావరణ మార్పులు, రవాణా సమస్యలు వంటి పరిణామాలు అంతర్జాతీయ ఆహార సరఫరా వ్యవస్థను ప్రభావితం చేసే అవకాశం ఉందని లాహిరి హెచ్చరించారు. దిగుమతి చేసుకునే దేశాల్లో ఉత్పత్తి తగ్గినా, అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఒక్కసారిగా పెరిగినా భారత్‌పై దాని ప్రభావం తప్పదని పేర్కొన్నారు.

బంగాళాఖాతంలో మరో తుపాను ఏర్పడితే.. పేరు ఇదే.. 'అక్వాన్'!

బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ వాతావరణ పరిస్థితులు అనుకూలించి ఈ వ్యవస్థ బలపడి తుపానుగా మారితే, దానికి 'అక్వాన్' అని నామకరణం చేయనున్నారు. అంతర్జాతీయ తుపానుల నామకరణ నిబంధనల ప్రకారం ఈ పేరును ఇరాన్ దేశం సూచించింది. 'అక్వాన్' అంటే ఇరాన్ పురాణాల ప్రకారం 'దుష్ట మనస్సు' అనే అర్థం వస్తుంది. ఇది ప్రస్తుత సీజన్‌లో బంగాళాఖాతంలో ఏర్పడే మూడో తుపానుగా రికార్డు కానుంది. ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడించిన వివరాల ప్రకారం... దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ఆగ్నేయ బంగాళాఖాతంలో నేడు (నవంబర్ 13న) అల్పపీడనం ఏర్పడింది. ఇది నవంబర్ 14 నాటికి తీవ్ర అల్పపీడనంగా మారి, నవంబర్ 15 నాటికి వాయుగుండంగా బలపడనుంది. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, ఇతర వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే నవంబర్ 18 నాటికి మధ్య బంగాళాఖాతంలో ఇది తీవ్రరూపం దాల్చి తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయి. గత రెండు తుపానులతో పోలిస్తే ఈ వ్యవస్థ మార్గం భిన్నంగా ఉండేలా కనిపిస్తోంది. తాజా అంచనాల ప్రకారం ఈ తుపాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరాలకు దూరంగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సముద్రంలోనే దిశ మార్చుకుని (రీ-కర్వ్ అయి) ఉత్తర దిశగా పయనించే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ ఉత్తర దిశగా



సాగితే పశ్చిమ బెంగాల్ లేదా బంగ్లాదేశ్ తీరాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. శనివారం నాటికి ఇది వాయుగుండంగా మారిన తర్వాత దీని గమనం, తీరం దాటే ప్రాంతంపై మరింత స్పష్టత వచ్చే వీలుంది. మరోవైపు అమరావతి వాతావరణ కేంద్రం విడుదల చేసిన వివరాల ప్రకారం... ఈ వాతావరణ మార్పుల ప్రభావంతో అండమాన్ సముద్రంలో నవంబర్ 14, 15 తేదీల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో నవంబర్ 14, 16 తేదీల్లో, నైరుతి బంగాళాఖాతంలో నవంబర్ 15 నుంచి 17 వరకు గంటకు 45 నుంచి 55 కిలోమీటర్లు, గరిష్ఠంగా 65 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీయవచ్చని అధికారులు హెచ్చరించారు. అయితే, ప్రస్తుతం వ్యవస్థ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, తుపానుగా రూపాంతరం చెందుతుందా లేదా అనే విషయాన్ని ఇప్పుడే నిర్ధారించలేమని భారత వాతావరణ విభాగం (×వీణ) అధికారులు స్పష్టం చేశారు. పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని, ప్రజలు అధికారిక సమాచారాన్ని గమనిస్తూ ఉండాలని సూచించారు.